క్లుప్తంగా

భక్తి శ్రద్ధలతో సుంకులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

గిద్దలూరు రూరల్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మండలంలోని దిగువమెట్ట చెంచుకాలనీలో నూతనంగా నిర్మించిన సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రూ.10 లక్షల టీటీడీ నిధులతో సుంకులమ్మ విగ్రహప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సమరసతా సేవా ఫౌండేషన్, ఎస్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ క్రిష్టారావు, వైఎస్సార్ సీపీ నాయకులు, మనోజ్‌చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

రాచర్ల: మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్సై కృష్ణపావని అన్నారు. స్థానిక రాచర్ల బస్‌స్టాండ్ సెంటర్‌లో బుధవారం పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆదిశేషయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు పొగాకుపై అపరాధ రుసుం రద్దు


పొగాకును పరిశీలిస్తున్న వేలం అధికారి గిరిరాజ్‌కుమార్

పొదిలి: పొగాకు అదనపు విక్రయాలపై అపరాధ రుసుంను పూర్తిగా రద్దు చేసినట్లు వేలం అధికారి గిరిరాజ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు పేర్కొన్నారు. 2022–23వ సంవత్సరానికి సంబంధించి మాత్రమే ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. అధిక పంట పండించిన రైతులు స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని క్షేత్ర స్థాయి సిబ్బందికి అందజేయాలని సూచించారు.

వైద్య రంగానికి పెద్ద పీట


108 వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గిద్దలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో వైద్య రంగానికి పెద్ద పీట వేశారని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని ఏరియా వైద్యశాల ఆవరణలో నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన మూడు అంబులెన్స్ 108 వాహనాలను బుధవారం ఎమ్మెల్యే అన్నారాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. అందులో భాగంగానే ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అంబులెన్స్ సర్వీసులు పెంచుతూ మరిన్ని వైద్య సేవలు అందిస్తోందన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సమయానికి వైద్యశాలకు తరలించేందుకు 108 వాహనాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని రోగులకు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైద్యశాల సూపరింటెండెంట్ డా.సుధాకర్, డా.ఖాదరయ్య, వైద్యశాల కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, 108 సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పొలం విషయంలో ఇరువర్గాల ఘర్షణ

దొనకొండ: పొలం విషయంలో ఇరువర్గాల వారు ఘర్షణ పడిన సంఘటన మండలంలోని చందవరం పంచాయతీ దేశిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన ముడమంచు గురుమూర్తి, యరగొర్ల సుబ్బయ్య వర్గాలకు పొలం విషయంలో చాలా రోజుల నుంచి వివాదం నడుస్తోంది. రెవెన్యూ వారు ముడమంచు గురుమూర్తి వర్గానికి చెందిన పొలంగా గుర్తించి హక్కు కల్పించారు. తమకు కూడా హక్కు ఉందని యరగొర్ల సుబ్బయ్య వర్గం వారు గురుమూర్తి వర్గానికి చెందిన సాదం పేరయ్యపై దాడి చేయగా, ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ఆగ్రహించిన గురుమూర్తి వర్గం వారు యరగొర్ల సుబ్బయ్య వర్గంపై దాడిచేయగా యరగొర్ల వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి. ఇద్దరినీ దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరస్పర ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.సైదుబాబు తెలిపారు.

తెల్లబాడు హెచ్‌ఎంగా నీతమ్మ

దొనకొండ: మండలంలోని తెల్లబాడు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా ముడమాల నీతమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పాఠశాలను, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.


సమావేశంలో అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే


మార్కాపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి


కాలువపల్లెలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు


లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సబ్ కలెక్టర్ సేతు మాధవ్


యర్రగొండపాలెంలో సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు, నేతలు


పెద ఉల్లగల్లులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ సునీతాబ్రహ్మారెడ్డి, అధికారులు

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

గిద్దలూరు రూరల్: అర్హతనే ప్రామాణికంగా తీసుకుని కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో జగనన్న పాలన కొనసాగుతుందని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ఏబీఎం పాలెం 2వ సచివాలయం, అర్బన్ కాలనీ సచివాలయం, మండలంలోని ముండ్లపాడు, బురుజుపల్లె గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష సమావేశాలల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష పథకం ద్వారా నిర్వహించిన సమావేశాల్లో అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఎంపీపీ కడప లక్ష్మీ, తహశీల్దార్ డి.సీతారామయ్య, కమిషనర్ వై.రామకృష్ణయ్య, ఎంపీడీఓ హేమలత, వైస్ చైర్మన్ ఆర్.డి.రామకృష్ణ, ఈఓఆర్డీ చెన్నారావు, వైఎస్సార్ సీపీ నాయకులు దమ్మాల జనార్దన్‌రెడ్డి, ఈశ్వర్‌నాయుడు, ఓబులరావు, కలువా సుబ్బారావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాటకు కట్టుబడే వ్యక్తి వైఎస్ జగన్

బేస్తవారిపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతున్నారని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష పథకంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీవీ రాజయ్య, సర్పంచ్ బుద్దుల ఆశ్రీతజ్యోతి, మండల ఉపాధ్యక్షుడు డీ ఖాజామీయా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, తహసీల్దార్ డీవీబీ వరకుమార్, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

మీ అందరి సంక్షేమమే నా బాధ్యత

రాచర్ల: మీ అందరి సంక్షేమమే నా బాధ్యతగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని కాలువపల్లె, యడవల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అనంతరం కాలువపల్లె గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్.ఖాసింబీ, వైస్ ఎంపీపీ చిట్టెం ఎలిశమ్మ, యడవల్లి ఎంపీటీసీ భవనం ధనమ్మ, కాలువపల్లె సర్పంచ్ మీనిగ నారామణమ్మ, ఎంపీడీవో కే.కవితా చౌదరి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ భారతిబాయ్, వ్యవసాయాధికారి షేక్.అబ్దుల్ రఫీక్, పంచాయతీరాజ్ డీఈ ప్రసాదరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళి, జేసీఎస్ కన్వీనర్ బి.నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు పగడాల శ్రీరంగం, భవనం కోటి రెడ్డి, ఎస్సై కృష్ణపావని, ఎంఈవో గిరిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పత్రాల పంపిణీ

కంభం: అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారికి సర్టిఫికెట్లను డీఎల్‌డీవో సాయికుమార్ చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, కందులాపురం సర్పంచ్ బత్తులతిరుపాలమ్మ(రజని), డిప్యూటీ తహసీల్దార్ స్వాతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సులభంగా ధ్రువీకరణపత్రాలు

పుల్లలచెరువు: గ్రామాల్లో అర్హత కలిగిన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కారాదన్నదే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమని మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవ్ అన్నారు. మండలంలోని రాచకొండ, ముటుకుల గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. రాచకొండలో జరిగిన సురక్ష కార్యక్రమాన్ని మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాల్స్‌ను పరిశీలించి, సచివాలయ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు సక్రమైన సమాధానం చెప్పక పోవడంతో


సూదనగుంటలో సర్టిఫికెట్లు అందిస్తున్న అధికారులు, నాయకులు

ఆగ్రహం వ్యక్తం చేశారు. పని చేసేటప్పుడు బాధ్యతగా పనిచేయాలని, లబ్ధిదారులను ఇబ్బందులను గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్‌కలెక్టర్ చేతుల మీదగా లబ్ధిదారుకు పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, తహసీల్దార్ దాసు, ఎంపీడీఓ మరియదాసు, ఈఓఆర్డీ బాలునాయక్, ఎంఎల్ఓ వాసు, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: మండలంలోని గొల్లపల్లి, జి.ఉమ్మడివరంలో జగనన్న సురక్ష నిర్వహించారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడారు. గొల్లపల్లిలో తహసీల్దార్ వి.కిరణ్‌కుమార్ 185 మందికి, జి.ఉమ్మడివరంలో ఎంపీడీఓ సాంబశివరావు 157 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈఓపీఆర్డీ మురళీమోహన్, ఆర్ఐ ముకుందహరి, సర్పంచులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్వీ పిచ్చయ్య, ఇతర నేతలు పాల్గొన్నారు.

పెద్దారవీడు : మండలంలో పుచ్చకాయలపల్లి, పెద్దారవీడు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ ఎం నాసరురెడ్డి, తహసీల్దార్ ఎంపీ కృష్ణారెడ్డి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచులు దుగ్గెంపు చెన్నమ్మ, వజ్రాల రామలక్ష్మమ్మ, ఎంపీటీసీ గొట్టం రాజనారాయణమ్మ, డీటీ శ్రీనివాసులు, పీఎస్‌లు ప్రవీణ్‌కుమార్, సుగంధర్, వైఎస్సార్ సీపీ జిల్లా సేవాదళ్ కార్యదర్శి కాసు వెంకటరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు వెన్నా కాశిరెడ్డి, పొందుగుల సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మండలంలోని గురిజేపల్లి, బోయలపల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు 553 సమస్యలు పరిష్కరించారు. గురిజేపల్లిలో 251 సర్వీసులు, బోయలపల్లిలో 303 సర్వీసులకు సంబంధించి లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లను అందచేశారు. తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, ఎంపీడీఓ వవీ నాగేశ్వరప్రసాద్, డీటీ విజయభాస్కర్, ఈఓపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కె.సుధామాధురి, కె.శ్రీనివాసరావు, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

దర్శి: అర్హులందరికీ వెంటనే న్యాయం చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారని దర్శి నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. స్థానిక 2వ సచివాలయంలో కమిషనర్ మహేశ్వరరావు, పోతవరం సచివాలయంలో ఈవోఆర్డీ శోభన్‌బాబు, పాతకమూరు సచివాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. దర్శి–2 సచివాలయంలో 490 అర్జీలు రాగా, 293 పరిష్కారమయ్యాయి. 193 అర్జీలకు 25 రోజుల సమయం కేటాయించారు. పోతవరంలో 637 అర్జీలు రాగా, 486 పరిష్కారమయ్యాయి. 151 అర్జీలకు సమయం కేటాయించారు. పాతకమూరులో 205 అర్జీలు రాగా, 197 తక్షణం పరిష్కారమయ్యాయి. 8 అర్జీలకు సమయం


దర్శి మండలం పోతవరంలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఈవోఆర్డీ

కేటాయించి మిగిలిన వాటిని పరిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, కౌన్సిలర్లు వీసీ రెడ్డి, మేడం మోహన్‌రెడ్డి, మోహన్‌బాబు, బాబూరావు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు...

ముండ్లమూరు: గ్రామాల్లో పేదలకు మెరుగైన సేవలందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి తెలిపారు. మండలంలోని పెద ఉల్లగల్లు, నూజిళ్లపల్లి గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. పెద ఉల్లగల్లులో 198 మందికి, నూజిళ్లపల్లిలో 392 మందికి అవసరమైన సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, తహసీల్దార్ నయీంఅహ్మద్, ఎంపీడీఓ కె.కుసుమకుమారి, సర్పంచ్‌లు జనమాల నాగేంద్రం, రాంబాబు, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు గుణపాటి వెంకటేశ్వరరెడ్డి, డీటీ పుల్లారెడ్డి, ఈఓఆర్డీ రాజశేఖరరెడ్డి, వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్‌బాషా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాళ్లూరు మండలంలో...

మండలంలోని విఠలాపురం, మన్నేపల్లి సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. విఠలాపురం సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు పాల్గొన్నారు. మన్నేపల్లిలో 80 మందికి, విఠలాపురంలో 339 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మన్నేపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, ఈవోఆర్డీ కేజీఎస్ రాజు, డీటీ ఇమ్మానుయేలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష నిరుపేదలకు శ్రీరామ రక్ష...

దొనకొండ: ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పేదలకు శ్రీ రామ రక్ష అని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి అన్నారు. మండలంలోని మంగినపూడి, పెదన్నపాలెం గ్రామ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. మంగినపూడిలో 179, పెదన్నపాలెంలో 250 అర్జీలను పరిష్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాచగొర్ల మహేష్, మిండాల మంగమ్మ నాగయ్య, తహసీల్దార్ ఎం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈఓఆర్డీ ఎస్.డేవిడ్, పంచాయతీ కార్యదర్శులు నాగార్జున, యల్లాబాబు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు...

కురిచేడు: అర్హతే ప్రామాణికంగా అందరికీ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమరగంగవరం, ఆవులమంద గ్రామాల్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పడమరగంగవరంలో 174 దరఖాస్తులు అందగా, 142 పరిష్కరించినట్లు ఈవోఆర్డీ ఆర్‌వీఎస్ ప్రసాదరావు తెలిపారు. ఆవులమంద గ్రామ సచివాలయంలో 225 దరఖాస్తులు రాగా, 209 పరిష్కరించినట్లు తహసీల్దార్ జ్వాలా నరసింహారావు తెలిపారు. అనంతరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పడమరగంగవరం, అలవలపాడు, ఆవులమంద సర్పంచ్‌లు కాసు భాస్కరరెడ్డి, వీరగంధం శాంత, చలంచర్ల కావేరి, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ, మండల ఉపాధ్యక్షురాలు అన్నెం అరుణ, పంచాయతీ కార్యదర్శులు, ఏఎంసీ డైరెక్టర్ కాకర్ల కాశయ్య, అన్నెం అమరనాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, గొట్టిపాటి బాలకోటయ్య, పెద్ద పెద్దయ్య, ఎంపీటీసీలు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో బహుళ ప్రయోజనాలు

మార్కాపురం: జగనన్న సురక్షతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పట్టణ జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, వార్డు ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్, పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఉస్మాన్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, కౌన్సిలర్ సిరాజ్, డీఈ సుబానీ పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

అర్హత ఉంటే అన్యాయం జరగకూడదు

తర్లుపాడు: సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలుజువ్వలపాడు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొత్తం 920 దరఖాస్తులు రాగా 891 మందికి సర్టిఫికెట్లు అందించినట్లు తహసీల్దార్ అబ్దుల్ హమీద్ వివరించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, వలంటీర్లను ఎమ్మెల్యే అభినందించారు. ముందుగా ఎమ్మెల్యేను పార్టీ ముఖ్య నాయకులు మందా కొండారెడ్డి, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి, తహశీల్దార్ అబ్దుల్ హమీద్, సర్పంచ్‌లు శిఖామణి, గంటా వెంకటరెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయండి

30 ఏళ్లుగా నివాసముంటున్న ఇళ్లను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఖాళీ చేయమంటున్నారని, తమకు న్యాయం చేయాలని కలుజువ్వలపాడు ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాల మహిళలు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై తహశీల్దార్‌ను వివరణ కోరిన ఎమ్మెల్యే.. ఇరువర్గాలతో మాట్లాడి పేదలకు న్యాయం చేయాలని సూచించారు.

తర్లుపాడు సచివాలయంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహులతోపాటు సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ వెన్న సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ వి.అంకమ్మ, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సచివాలయ కన్వీనర్ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో మొత్తం 738 అర్జీలు రాగా 380 మందికి సర్టిఫికెట్లు అందజేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

పొదిలి రూరల్: మండలంలోని సూదనగుంట సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 250 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేసినట్లు ఎంపీడీఓ శ్రీకృష్ణ, తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సూదనగుంట, తుమ్మగుంట సర్పంచ్‌లు కసిరెడ్డి కోటిరెడ్డి, అంబవరపు తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కసిరెడ్డి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, అంబవరపు నారాయణరెడ్డి, పీఎస్ పద్మ, వీఆర్వో దుర్గాప్రసాద్, ఎద్దు నగేష్ సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని వద్దిమడుగు, కాట్రగుంట గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. జగనన్న సురక్ష పథకం సర్వే తీరును ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ ప్రసాద్, ఈఓపీఆర్డీ జనార్దన్, వైస్ ఎంపీపీ గొంగటి జెనిఫా, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

5 నిముషాల్లోనే పని చేసి పంపారు...



దర్శి మండలం సందువారిపాలేనికి చెందిన దివ్యాంగుడు పీ సంజీవరావు తన ఆధార్ నంబర్‌కు సెల్ నంబర్ అనుసంధానం కోసం జగనన్న సురక్ష కార్యక్రమానికి వెళ్లారు. అక్కడ కేవలం 5 నిముషాల్లోనే ఆ పని పూర్తి చేసి పంపించడంతో ఇంత వేగంగా పని పూర్తవుతుందని అనుకోలేదంటూ ఆనందం వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష లాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, వలంటీర్ల సేవలు మరువలేనివని సంజీవరావు అన్నారు. తనకు ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటికొచ్చి నిద్రలేపి వికలాంగుడి పింఛన్ ఇస్తున్నారని, గత ప్రభుత్వంలో పింఛన్ కోసం కార్యాలయాలకు వెళితే సర్వర్లు పని చేయక పడిగాపులు కాసి అలసిపోయి అక్కడే నిద్రపోయేవాళ్లమని గుర్తుచేసుకున్నారు. అలాంటి పరిస్థితుల నుంచి ప్రస్తుతం ఇంటి వద్దే సేవలు పొందడం ఆనందంగా ఉందన్నారు. బతికున్నంత కాలం జగనన్నకే ఓటేస్తానని అన్నారు.

అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా..



ఇతని పేరు గొంగలిరెడ్డి శివశంకర్‌రెడ్డి. బేస్తవారిపేట మండలంలోని పాపాయిపల్లెలో వ్యవసాయదారుడు. కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటర్మీడియెట్ పూర్తి చేశాడు. ఇంజినీరింగ్‌లో చేరాల్సి ఉంది. ఇతని కుమారునికి ఇన్‌కం, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ అవసరం అయింది. జగనన్న సురక్ష పథకంలో వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి అవసరమైన సర్టిఫికెట్ల గురించి తెలుసుకున్నారు. అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకుని టోకెన్ ఇచ్చారు. బుధవారం బేస్తవారిపేటలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో పిల్లలకు అవసరమైన సర్టిఫికెట్లు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా అందజేశారు.

కౌలు కార్డు మంజూరుపై హర్షం



ఈ రైతు పేరు కోలగట్ల రామకృష్ణారెడ్డి, స్వగ్రామం తర్లుపాడు. గత కొన్నేళ్లుగా స్థానికంగా పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. కౌలుకార్డు ద్వారా ప్రయోజనాలు ఉంటాయని వలంటీర్ ద్వారా తెలుసుకుని తగిన పత్రాలతో బుధవారం సచివాలయానికి వచ్చారు. అధికారులు పత్రాలను పరిశీలించి కౌలు కార్డును వెంటనే అందించారు. గతంలో కౌలు కార్డుకోసం వీఆర్ఓ, అగ్రికల్చర్ అధికారుల చుట్టూ 20 రోజులపాటు తిరిగితేగానీ ఇచ్చేవారు కాదని, కానీ ఇప్పుడు వెంటనే మంజూరు చేశారని రామకృష్ణబ్బారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.



వైఎస్సార్ సీపీలోకి టీడీపీ మాజీ కౌన్సిలర్


ఎమ్మెల్యే కేపీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి

మార్కాపురం: వైఎస్సార్ సీపీ కార్యకర్తల వెన్నంటే ఉంటానని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక తూర్పువీధిలో టీడీపీ మాజీ కౌన్సిలర్ గొలమారి నారాయణరెడ్డి తన అనుచరులైన సుమారు 50 మంది కార్యకర్తలతో కలిసి బుధవారం రాత్రి ఎమ్మెల్యే కేపీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మార్కాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పార్టీలో చేరుతున్నట్లు నారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ సోదరుడు కృష్ణ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు సిరాజ్, కృష్ణ, చంద్ర, బుసెట్టి నాగేశ్వరరావు, మారంరెడ్డి లతా రామకృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మిరావళి, పార్టీ ప్రధాన కార్యదర్శి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్‌కు ఫిట్‌నెస్ తప్పనిసరి

దర్శి: స్కూల్ బస్‌లకు ఫిట్‌నెస్ తప్పనిసరని, ఫిట్‌నెస్ లేకపోతే బస్‌లు సీజ్ చేస్తామని ఎంవీఐ రవి పాఠశాలల యాజమాన్యాలను హెచ్చరించారు. బుధవారం పొదిలికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్‌ను సీజ్ చేసి రూ.50,360 పెనాల్టీ విధించారు. బస్‌లకు వెంటనే ఫిట్‌నెస్ చేయించుకోవాలని యజమానులకు విజ్ఞప్తి చేశారు.

హైస్కూల్ నిర్మాణానికి స్థలం కేటాయింపు

ముండ్లమూరు: మండలంలోని పూరిమెట్లలో హైస్కూల్ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జేసీ కె.శ్రీనివాసులు తెలిపారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని బుధవారం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావుతో కలిసి జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజి, ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ నయీం అహ్మద్, డీటీ పుల్లారెడ్డి, సర్వేయర్ హనుమంతరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సరీల తనిఖీ

దర్శి: మండలంలోని చలివేంద్ర గ్రామంలో మిరప, టమోటా నారు పెంచే నర్సరీలను ఉద్యానవన శాఖాధికారి ఎం.రవివెంకన్నబాబు బుధవారం తనిఖీ చేశారు. నర్సరీ యాజమాన్యంతో మాట్లాడుతూ నర్సరీ యాక్ట్–2010 ప్రకారం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విత్తన రసీదులు, నారు మొక్కల స్టాక్, కొనుగోలు, అమ్మకం బిల్లుల రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. లాట్ లేదా బ్యాచ్ నంబర్లు వేసి పెట్టుకోవాలని సూచించారు. ప్రమాణాలు పాటించకపోతే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు.

మార్కాపురం టౌన్ ఎస్సై తీరు సరికాదు

మార్కాపురం టౌన్: తాము చదువుతున్న విద్యా సంస్థలకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ బుధవారం పట్టణంలోని కోర్టు సెంటరులో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న తమపై పట్టణ ఎస్సై శశికుమార్ దురుసుగా ప్రవర్తించారని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ప్రజా సంఘాల నాయకులు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం కోర్టు సెంటరులో ధర్నాలో పాల్గొన్న సీపీఎం పట్టణ కమిటీ సభ్యుడు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగుల సురేష్ కుమార్‌తో ఎస్సై శశికుమార్ అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ మేరకు ఎస్పీ, డీఐజీకి ఆధారాలు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ముఖ్య ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.